ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ.23.09.2025 సమయం. 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మేడారంలో పర్యటిస్తున్నారు. సమ్మక్క , సారలమ్మ జాతర ప్రాంతంలో చేపట్టనున్న అభివృద్ధి ప్రణాళికను కాసేపట్లో విడుదల చేస్తారు.

2. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తామని గనులు , కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి హామీ ఇచ్చారు.

3. కృష్ణా నదిపై ఆల్మట్టి ప్రాజెక్టు ఎత్తు పెంచేందుకు కర్నాటక ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను రాష్ట్ర ప్రభుత్వం అడ్డుకోవాలని బిజెపి రా ష్ట్ర అధ్యక్షు డు ఎన్. రామచందర్ రావు డిమాండ్ చేశారు.

4. ఈరోజు నుంచి మూడు రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ప్రాంతీయ వాతావరణ కేంద్రం అంచనా వేసింది.

**CM MULUGU:**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ములుగు జిల్లా పర్యటనలో భాగంగా ఈరోజు మేడారంలో పలు కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. మేడారం సమ్మక్క , సారలమ్మ అమ్మవార్లకు తులాభారం సమర్పించిన ముఖ్యమంత్రి ఆలయ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేస్తున్నారు. ముఖ్యమంత్రితో మంత్రులు కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి ఉన్నారు. స్థానిక పూజారులు , పెద్దలతో ఆలయ అభివృద్ధి పనులపై

ముఖ్యమంత్రి సమీక్షిస్తారు. అనంతరం స్థానికంగా ఏర్పాటు చేసిన బహిరంగసభలో మాట్లాడుతారు.

-------MSL

**<u>మంచిర్యాల వివేక్</u>**

ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేస్తామని రాష్ట్ర కార్మిక, మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. ఈరోజు మంచిర్యాల జిల్లా, మందమర్రి, క్యాతనపల్లి మున్సిపాలిటీలలో ఆయన పర్యటించారు. మందమర్రిలో 82 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.

**సౌండ్ బైట్....మంత్రి వివేక్ వెంకటస్వామి...**

పీటీసీ, మంచిర్యాల

**సేవా పర్వ్ -11 ప్రధానమంత్రి కౌశల్ వికాస్**

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం సేవా-సుపరిపాలనే మంత్రంగా దేశంలో పరివర్తన కోసం నిరంతరం కృషి చేస్తోంది. సేవా పర్వ్ - సీరీస్ లో భాగంగా , మోదీ ప్రభుత్వం ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజనతో యువతకు సాధికారత కల్పించిన తీరుపై ప్రత్యేక కథనాన్ని అందిస్తున్నాం.

(Voicepackage-Telugu)

11 ఏళ్ళ క్రితం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధికారం చేపట్టినప్పుడు , ఆయనకొ కల ఉండేది. లక్షలాది మంది యువతకు నైపుణ్యాలందించాలనే కల. ఈ లక్ష్యంతోనే , స్కిల్ ఇండియా పథకం మొదలయింది. అందులో భాగంగా 2015 లో మొదలయిన ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన నిరాఘాటంగా 10 ఏళ్ళు కొనసాగింది. తన ఈ కల గురించి ప్రధానమంత్రి ఇలా చెబుతున్నారు.

*(PM BYTE) https://www.youtube.com/shorts/ueJxJLwmtqO *

ఈ పథకం కింద, ఈ ఏడాది జూలై నాటికి కోటీ 63 లక్షల మంది పైగా యువత శిక్షణ పొందారు. వీరిలో 45 శాతం మంది మహిళలు. ఈ పథకం నాల్గవ దశ ఇప్పుడు వచ్చే ఏడాది వరకు కొనసాగుతుంది. దీనికింద పొందిన శిక్షణ యువత తమ కెరీర్ మార్గాలను ఎంచుకోవడానికి , స్వంత ఉపాధి పొందటానికీ ఎంతగానో దోహదపడుతోంది. రాజస్థాన్ ఉదయ్‌పూర్‌కు చెందిన లబ్దిదారుడు, ఉమేష్ కుమార్ తన అనుభవం ఇలా పంచుకుంటున్నారు. ( Stand by line - తెలంగాణా రాష్ట్రానికి చెందిన యువకుడు తాను ఈ పథకంతో ఎంతో లబ్ది పొందానని చెబుతున్నారు.)

*BYTE - UMESH KUMAR https://www.youtube.com/watch?v=q2RNJ9DtKE8 *

దేశ, విదేశాల్లో భారతీయ యువత శక్తి సామర్ధ్యాలకు స్కిల్ ఇండియా మిషన్ కొత్త గుర్తింపునిస్తోంది. ప్రధానమంత్రి సమర్ధవంతమైన నాయకత్వం , దార్శనికత వల్లే స్కిల్ ఇండియా మిషన్ నవ భారతానికి శక్తివంతమైన ప్రతీకగా మారింది.

ఎంఎస్ఎల్

**<u>ఆల్మట్టి:</u>**

సుప్రీం కోర్టు ఆదేశాలున్నప్పటికీ ఆల్మట్టి ప్రాజెక్టు ఎత్తు పెంచేందుకు కర్నాటక ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అడ్డుకోవాలని BJP రాష్ట్ర అధ్యక్షులు N రామచంద్ర రావు డిమాండ్ చేశారు. కర్నాటక గత కొంత కాలంగా నిరంతరం భూ సేకరణ చేస్తోందనీ, ఈ ప్రయత్నాలను వెంటనే అడ్డుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. హైదరాబాద్ లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... రాజకీయాలకు అతీతంగా రాష్ట్ర ప్రయోజనాలను పరిరక్షించాలని కోరారు.

MSL

**<u>సిరిసిల్ల జీఎస్టీ</u>**

కేంద్ర ప్రభుత్వం   వస్తు సేవల పన్ను (జీఎస్టీ) సవరించడం వల్ల ప్రజలందరికీ మేలు జరుగుతుందని రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన డెయిరీ వ్యాపారి పొన్నం శ్రీనివాస్ చెప్పారు. ఆకాశవాణితో అయన మాట్లాడుతూ       ... ప్రధానమంత్రి నరేంద్రమోదీకి కృతజ్ఞతలు తెలియజేశారు.

బైట్ - పొన్నం శ్రీనివాస్

పీటీసీ సిరిసిల్ల

**బ్రేక్**

**జగిత్యాల గరీబ్ కళ్యాణ్ అన్న యోజన**

కేంద్ర ప్రభుత్వం అందరికీ ఆహారం అందించాలన్న లక్ష్యంతో ప్రవేశపెట్టిన గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకం జగిత్యాల జిల్లాలో పూర్తి స్థాయిలో అమలు అవుతోంది. గరీబ్ కళ్యాణ్ అన్న యోజన కింద తనకు ఉచిత రేషన్ బియ్యం అందుతున్నాయని  లబ్ధిదారుడు **రహమత్ ఖాస్** ఆకాశవాణితో చెప్పారు.

**బైట్ – రహమత్ ఖాస్, లబ్దిదారుడు**

పీటీసీ, జగిత్యాల

**సమ్మక్క ప్రాజెక్టు**

ములుగు జిల్లాలోని తుపాకులగూడెం సమీపంలో గోదావరిపై నిర్మిస్తున్న సమ్మక్క సాగర్ ప్రాజెక్టు నిర్మాణంపై తమకెలాంటి అభ్యంతరం లేదని ధ్రువీకరించేందుకు ఛత్తీస్‌గఢ్ సుముఖత వ్యక్తం చేసింది. తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఇంజినీర్ల బృందంతో కలిసి నిన్న రాయ్‌పుర్ వెళ్లి.. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయ్  తో సమావేశమయ్యారు. దీంతో, ప్రాజెక్టుకు నిరభ్యంతర పత్రం మంజూరు చేసేందుకు విష్ణుదేవ్ సాయ్ సూత్రప్రాయంగా అంగీకారం తెలిపారు.

పీఎన్

**కోర్ అర్బన్ సిటీ రివ్యూ**

తెలంగాణ రైజింగ్ కోర్ అర్బన్ ఏరియాను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. లక్షల కుటుంబాలు నిత్యం వలస వస్తున్నాయని , వారికి మౌలిక వసతులు అందించేందుకు ప్రాధాన్యమివ్వాలని , గ్లోబల్ సిటీకి చిరునామాగా అభివృద్ధి చేయాలని సూచించారు. సచివాలయంలో 'తెలంగాణ రైజింగ్ కోర్ అర్బన్ ఏరియా' అభివృద్ధిపై నిన్న జరిగిన సమీక్ష సమావేశంలో ముఖ్యమంత్రి చర్చించారు.
పీఎస్

**కాంగ్రెసు – ఓట్లు:**

ఓటర్ల జాబితా అక్రమాలపై గ్రామ స్థాయిలో సంతకాల సేకరణను ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని PCC అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్ , AICC ప్రధాన కార్యదర్శి మీనాక్షీ నటరాజన్ పార్టీ పదాధికారులు, కార్యకర్తలను కోరారు. ఈ ఉదయం వీడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడుతూ , వచ్చే నెల 15వ నాటికి గ్రామ గ్రామాన సంతకాల సేకరణ ఊర్తి కావాలన్నారు. ఈ విషయమై AICC, రాహుల్ గాంధీ చేస్తున్న ఉద్యమానికి ఊతమిచ్చేలా , పెద్దస్ తాయిలో సేకరణ జరగాలన్నారు. పార్టీ డిజిటల్ మెంబర్షిప్ లో రాష్ట్రం మొదటి స్థానంలో ఉందనీ , ఓటర్ల జాబితా అవకతవకలపై ప్రజల్లో పూర్తి అవగాహన , చైతన్యం తేవాలనీ దిశా నిర్దేశం చేశారు. పలువురు మంత్రులూ ఈ సమావేశంలో పాల్గొన్నారు.
**-----MSL**

**జనగామ సుకన్య**

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సుకన్య సమృద్ధి యోజన పథకం బాలికలకు వారి భవిష్యత్తులో ఆర్థిక భరోసాగా నిలుస్తుందని జనగామ జిల్లా కేంద్రంలోని హెడ్ పోస్ట్ మాస్టర్ శంకర్ తెలిపారు. సుకన్య సమృద్ధి యోజన పథకం ప్రయోజనాలను ఆకాశవాణి ప్రతినిధికి వివరించారు.

బైట్ - శంకర్, హెడ్ పోస్ట్ మాస్టర్

పీటీసీ జనగామ

**ఎలక్ట్రిక్ బస్ స్టేషన్లు**

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఎలక్ట్రిక్ బస్సుల కోసం 10 బస్ స్టాండ్లను ఆర్టీసీ సంస్థ ఎంపిక చేసింది. ఇప్పటికే ఉన్న చార్జింగ్ స్టేషన్లతో కలిపి మొత్తం 19 బస్టాండ్లను ఎలక్ట్రిక్ బస్‌ల కోసం సిద్ధం చేస్తున్నారు. ఇప్పటికే ఉన్న బస్టాండ్‌లను ఎలక్ట్రిక్ వాహనాల కోసం మార్పులు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

డెస్క్

**జనగామ నళిని**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అనారోగ్యంతో బాధపడుతున్న మాజీ డీఎస్పీ దొనకొండ నళినిని పరామర్శించారు.  సర్వీస్ సంబంధిత సమస్యలు ఏమైనా ఉన్నా        ,  నిబంధనల ప్రకారం త్వరలోనే పరిష్కరిస్తామని ముఖ్యమంత్రి సందేశాన్ని నళినికి తెలియజేశారు.

పీటీసీ,  జనగామ

**గోల్కొండ రోప్ వే**

కుతుబ్ షాహీ టూంబ్స్ నుంచి గోల్కొండ కోట వరకు ప్రతిపాదించిన రోప్ వే ప్రాజెక్టు అధ్యయనం కోసం సైట్‌ఫ్రాంక్ సంస్థను కన్సల్టెన్సీగా హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్ మెంట్ అథారిటీ (హెచ్ఎండీఏ) ఎంపిక చేసింది. దాదాపు ఒకటిన్నర కిలో మీటర్ల దూరం నిర్మించే ఈ రోప్ వే  ప్రైవేట్ పబ్లిక్ పార్ట్ నర్ షిప్ (పీపీపీ) పద్దతిలో ఏర్పాటు చేయనున్నారు.

డెస్క్

**వాతావరణం**

ఈరోజు రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో అక్కడక్కడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ ప్రాంతీయ వాతావరణ కేంద్రం తెలియజేసింది. మరో రెండు రోజులు కూడా ఇదే పరిస్థితి ఉంటుందని వెల్లడించింది.

పీఎన్

**<u>వర్షాలు</u>**

రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో నిన్న అతి భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురిశాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలో అత్యధికంగా 12.78 సెంటీ మీటర్లు , ములుగులో 10.7 సెంటీ మీటర్లు, హైదరాబాద్లో 10.85 సెంటీ మీటర్లు , హనుమకొండలో 10.3 సెంటీ మీటర్లు , జనగామలో 10.18 సెంటీ మీటర్ల వర్షపాతం నమోదయ్యింది.

డెస్క్

**నేడు ముద్దపప్పు బతుకమ్మ**

పల్లెల్లో బతుకమ్మ సంబురాలు మిన్నంటుతున్నాయి. మూడో రోజు అయిన ఈరోజు పేర్చే బతుకమ్మను ముద్దపప్పు బతుకమ్మగా పిలుచుకుంటారు. బతుకమ్మ ఆడిన తర్వాత ముద్దపప్పు, బెల్లం ఇచ్చి పుచ్చుకుంటారు. ముద్దపప్పు జ్ఞాపకశక్తిని పెంపొందిస్తుందని నిపుణులు చెబుతారు.

డెస్క్

**మంచిర్యాల ఎల్లంపల్లి**

శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్ట్ కు భారీగా వరద నీరు వచ్చి చేరుతుండటంతో జలకళను సంతరించుకుంది. ప్రాజెక్ట్ నీటి సామర్థ్యం 148 మీటర్లు కాగా, 147.45 మీటర్లకు చేరింది. ఎగువ ప్రాంతాల నుంచి 4లక్షల 25వేల 311 క్యూసెక్కులు ఇన్ ఫ్లో ఉండగా , 38 గేట్లు ఎత్తి 4లక్షల 63వేల 923 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

పీటీసీ, మంచిర్యాల

**జీవో రిలీజ్**

షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ పరిధిలోని వివిధ కేటగిరీలకు చెందిన 1 ,392 పోస్టులను కొనసాగిస్తూ ప్రభుత్వం GO No.1450 జారీ చేసింది. ఈ నిర్ణయంతో రాష్ట్రంలోని హాస్టళ్లు , ప్రీ–మెట్రిక్, పోస్ట్–మెట్రిక్ వసతి గృహాలు, ప్రత్యేక న్యాయస్థానాలు, జిల్లా కార్యాలయాల్లో సేవలు మరింత బలోపేతం అవుతాయని ఎస్సీ సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. అలాగే, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు , వేలాది కుటుంబాలకు ఆర్థిక భరోసా లభించనున్నాయని మంత్రి చెప్పారు.

పీఎస్

**మహబూబ్ నగర్ జీఎస్టీ**

GST శ్లాబుల తగ్గింపుతో సామాన్య , మధ్య తరగతి ప్రజలకు ఊరట లభిస్తుందని వ్యాపారులు కూడా చెబుతున్నారు. ద్విచక్ర వాహనాల ధరలు కొంతమేర తగ్గాయంటున్న వాహన షోరూం నిర్వాహకుడు దిలీప్ కుమార్ ఆకాశవాణితో మాట్లాడుతూ...

Byte: అశ్విని హీరో మోటార్స్ మేనేజింగ్ డైరెక్టర్ దిలీప్ కుమార్

పీటీసీ, మహబూబ్ నగర్

**డైలీ వైస్ వర్కర్ల నిరసన**

తమకు పెండింగ్లో ఉన్న ఏడు నెలల వేతనాలు చెల్లించాలని , జీవో నెంబర్ 64 రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ జిల్లాలోని గిరిజన హాస్టళ్లలో పనిచేస్తున్న డైలీ వేజ్ వర్కర్లు 11 రోజుల నుండి కలెక్టరేట్ ఎదుట చేస్తున్న నిరసన దీక్షలో భాగంగా ఈరోజు తెలంగాణ సాంస్కృతికి నిదర్శనమైన బోనాలను ఎత్తుకొని జిల్లా కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించి నిరసన తెలిపారు.

పీటీసీ, ఆసిఫాబాద్

**వేములవాడ దర్శనం**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో దేవీ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా రెండవ రోజు అమ్మవారు బ్రహ్మచారిణి అలంకారంలో దర్శనమిస్తున్నారు. ఆలయ స్థానాచార్యులు ఉమేష్ శర్మ ఆధ్వర్యంలో వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

పీటీసీ, సిరిసిల్ల

**ఆసిఫాబాద్ దరఖాస్తులు**

రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా అమలు చేస్తోన్న పథకాల కోసం మైనార్టీలు దరఖాస్తు చేసుకోవాలని ఆసిఫాబాద్ జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి అబ్దుల్ నదీం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. "రేవంతన్న కా సహారా మిస్కినో కే సాత్" ద్వారా మోపెడ్, బైక్, ఎలక్ట్రానిక్ బైక్ ల కోసం లక్ష

రూపాయలు, మహిళల స్వయం ఉపాధి కోసం "ఇందిరమ్మ మహిళ మైనార్టీ యోజన" కింద 50 వేల రూపాయలు ప్రభుత్వం అందిస్తుందని జరుగుతుందని తెలిపారు.

పీటీసీ ఆసిఫాబాద్

**<u>మేడారం రేవంత్</u>**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొద్దిసేపటి క్రితం మేడారం చేరుకున్నారు. హైదరాబాద్ బేగంపేట ఎయిర్ పోర్ట్ నుంచి ముఖ్యమంత్రితో పాటు.. మంత్రులు కొండా సురేఖ , పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి మేడారం వెళ్లారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుగా మేడారం సమ్మక్క , సారలమ్మ అమ్మవార్లను దర్శించుకున్నారు. అనంతరం సమ్మక్క, సారలమ్మల పూజారులు, గిరిజన ఆదివాసీ పెద్దలతో ఆలయ అభివృద్ధి పనులపై సమీక్షిస్తున్నారు. ఆ తర్వాత ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొని , ఆలయ అభివృద్ధి పనులకు సంబంధించి డిజిటల్ ప్లాన్ ను ముఖ్యమంత్రి విడుదల చేస్తారు.

పీటీసీ, ములుగు